

...లాంటిదే!

పీటర్ హెచ్. రోనాల్డ్స్



రామన్‌కి బొమ్మలు
వెయ్యటం ఇష్టం.



ఎప్పుడైనా.



ఏదైనా.



ఎక్కడైనా.



ఒక రోజు రామన్ పూల
వాజ్ వేస్తు   .




అతడి అన్న లియాన్ అతడి
భుజం మీద నుంచి చూశాడు.



లియాన్ పెద్దగా నవ్వసాగా .
"ఇది ఏమిటి?" అని అడిగాడు.




రామన్ జవాబు చెప్పలేకపోయాడు.



బొమ్మ వేస్తున్న కాగితాన్ని
ఉండలాగా నలిపి దూరంగా
విసిరేశాడు.

లియాన్ నవ్వు చాలాసేపటి వరకు
అతడి చెవుల్లో గింగురుమంటూ మోగింది.

బొమ్మలు “చక్కగా” వెయ్యటానికి
అతను ఎంతో ప్రయత్నించాడు. కానీ,
అతడికి రావటం లేదు.





అలా ఎన్నో నెలలు
ప్రయత్నించాడు, ఎన్నో
కాగితాలను నలిపి
పారేశాడు. చివరికి రామన్
పెన్సిల్‌ని కింద పెట్టేశాడు.
“ఇక చాలు!” అనుకునా .



అతడి చెల్లెలయిన మేరీసోల్
అతడిని గమనిస్తోంది.
“నీకు ఏం కావాలి?”
అంటూ రామన్ ఆమెను
కసురుకున్నాడు.


“నువ్వు బొమ్మలు వెయ్యటం చూస్తున్నాను,” ఆమె అంది.
“నేను బొమ్మలు వెయ్యటం లేదు. ఇక్కడి నుంచి వెళ్లు,”
రామన్ గొంతు తీవ్రంగా పలికింది.




మేరీసోల్ అక్కడినుంచి
పరిగెత్తింది. కానీ దానికంటే
ముందు రామన్ నలిపి
పారేసిన ఒక కాగితాన్ని
తీసుకుంది.



“ఇటు రా. దానిని నాకు
ఇచ్చెయ్యి,” అంటూ రామన్
ఆమె వెనక పరిగెత్తుతూ ఆమె
గదిలోకి వెళ్లాడు.



ఆమెను కేకలు వేద్దామని అనుకుంటుండగా అతడి దృష్టి
ఆమె గది గోడల మీద పడింది. అతడి నోటి నుంచి మాట రాలేదు...



తాను పారేసిన కాగితాలతో అలంకరించిన ఆ గది గోడలను రామన్ చూస్తూ ఉండిపోయాడు.



“నాకు ఇష్టమైన
బొమ్మలలో ఇది ఒకటి,” ఒక
బొమ్మను చూపిస్తూ
మేరీసోల్ అంది.



"పూల వాజ్ వేయటానికి
చేసిన ప్రయత్నమది. కానీ
అలా ఎంతమాత్రం
అనిపించటం లేదు,"
రామన్ అన్నాడు.
"అవుననుకో..., కానీ
'పూల వాజ్ లాగా'
కొంచెం అనిపిస్తోంది!"
మేరీసోల్ ఉత్సాహంగా
చెప్పింది.



"పూల వాజ్ లాగానా?" ఆ బొమ్మను రామన్ శ్రద్ధగా చూశాడు.
తరవాత, గోడకి ఉన్న అన్ని బొమ్మలు చూశాడు. ఇప్పుడు అవి అతడికి కొత్త కోణంలో కనపడుతున్నాయి.



“అవును...
నిజంగానే
‘...లాగా’ అయితే
అనిపిస్తునా .”

రామన్ మనస్సు కొంత తేలిక పడింది.
అతడిలో కొత్త ఉత్సాహం నిండింది.
'పూల వాజ్-లాగా' అని
ఆలోచించటంతో అతడు మనసు
నిండా ఎన్నో ఊహలు స్వేచ్ఛగా
ప్రసరిస్తున్నాయి.



ఏవో గీతలు అనిపించే వాటితో
బొమ్మలు గీయసాగాడు. అవి
వేగంగా తయారవుతున్నాయి.
ఇప్పుడు అతని మనస్సులో
ఆందోళన లేదు.






తన చుట్టుపక్కల
ప్రపంచాన్ని బొమ్మలుగా
రామన్ మళ్లీ
గీయసాగాడు. అతడు
అలా కుప్పలు తెప్పలుగా
బొమ్మలు గీశాడు.



దేనిదైనా *'...లాగా'*
బొమ్మ గీసి
సంతోషించేవాడు.


ఆ బొమ్మలతో ఎన్నో పుస్తకాలు, డైరీలు నింపేశాడు.




చెట్టు-లాగా




ఇల్లు-లాగా




పడవ-లాగా



మధ్యాహ్నం-లాగా




చేప-లాగా



సూర్యుడు-లాగా



శాంతి-లాంటిది ఏదో



అమాయకుడి-లాగా



ఉత్సాహం-లాంటిది ఏదో

‘...లాగా’ వంటి
భావనలు కూడా
గీయవచ్చని రామన్‌కి
అనిపించింది.



అలా బొమ్మలు వేసినట్టే అలాగే రాయటం కూడా మొదలుపెట్టాడు.



అతడు రాసినవి
కవితలో, కాదో అతడికి
తెలియదు. కానీ, కొన్ని
కవితల లాగా
ఉన్నాయి.




ఒక వసంత ఉదయాన ఎంతో
మంచి భావన ఒకటి వచ్చింది.
దానిని ...లాగా బొమ్మలు,
...లాగా కవితలు కూడా
పట్టుకోలేవు.



దానిని పట్టుకోకూడదని
అతడు అనుకున్నాడు.
అందుకు బదులు దానిని
ఆస్వాదించాలని
అనుకున్నాడు.

రామన్ ఎల్లప్పుడూ 'సంతోషం-లాగా' ఉండసాగాడు.





అయిపోయింది